ఉద్యమానికి ఊపిరి గద్దర్



గద్దర్ స్మృతివనం వద్ద ఆర్ట్ గ్యాలరీ

అల్వాల్: తెలంగాణ ఉద్యమానికి ఊపిరి గద్దర్ అని తెలంగాణ సాంస్కృతిక విభాగం చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతిని పురస్కరించుకుని వెంకటాపురం లోని మహాబోధి విద్యాలయంలోని గద్దర్ స్మృతివనం వద్ద ఆర్ట్ గ్యాలరీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గద్దర్ జీవిత విశేషాలను ఫోటోల గ్యాలరీలో ఏర్పాటు చేశారు. గద్దర్ సతీమణి విమల గద్దర్, ప్రజా సంఘాల నాయకులు సీఎల్.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసనకు మద్దతు

మేడి పాపయ్యమాదిగ

హబ్సిగూడ: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరగనున్న లక్షల డప్పుల నిరసన కార్యక్రమానికి తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ సంపూర్ణ మద్దతు తెలిపారు. గురువారం హబ్సిగూడలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే మాల, మాదిగలు ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ అమలులో నిర్లక్ష్యం తగదని వెంటనే అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. 7న జరిగే లక్ష డప్పుల నిరసన కార్యక్రమంలో ప్రతి మాదిగ, మాదిగ ఉపకులాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. నాగారం బాబుమాదిగ, మంచాల యాదగిరి, గెల్వన్న, మహిళ నేతలు జ్యోతి, రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



కుషాయిగూడ: గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవిక్లబ్ కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం జవహర్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. వనిత, నేర్లకంటి శ్రీనివాస్, ఉమ, మల్లేశం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని పరిరక్షించండి

అల్వాల్: మధురానగర్ కాలనీలోని వైఎస్ఆర్ పార్కు స్థలాన్ని కాపాడాలని ఫిర్యాదు చేస్తే తనపై దాడికి దిగి బెదిరింపులకు గురిచేస్తున్నారని శంకర్‌రావు అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, నెరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్రమ కట్టడాలను కూల్చివేసి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించాలని కోరారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

మేడ్చల్: మేడ్చల్ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల సలహాలు, సూచనలు, సమస్యలు తెలుసుకోవడానికి నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం సుధాకర్ తెలిపారు. ప్రయాణికులు శుక్రవారం 11 గంటల నుంచి 12 గంటల వరకు 9959226152 .

నంబర్లు మార్చారు.. నిర్మాణాలు చేపట్టారు !

- 104 సర్వే నంబరును 107గా మార్చారని..
- ప్రభుత్వ స్థలమంటున్న రెవెన్యూ అధికారులు
- కోర్టు పరిధిలో వివాదం



వివాదాస్పద స్థలంలో నిర్మించిన భవన నిర్మాణం



అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

కాప్రా: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ కాప్రా మండల పరిధిలోని ప్రభుత్వ భూములపై కొందరు కబ్జాదారులు కన్నేసి ఆక్రమణలకు యత్నిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అది ప్రభుత్వ స్థలమే..

కాప్రా మండలం వంపుగూడ సమీపంలోని 104 సర్వేనంబర్‌లో ప్రభుత్వం స్థలం ఉంది. ఈ సర్వే నంబరులో మొత్తం 8 ఎకరాల 6 గంటల భూమి ఉండగా.. అందులో కొంతభాగాన్ని వీకర్స్ సెక్షన్‌కు కేటాయించారు. ఇంకొంత భూమిని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖకు కేటాయించి విద్యార్థుల వసతి గృహాన్ని నిర్మించింది. అది పోగా ఇంకా 30 గుంటల ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

కబ్జాపై ఫిర్యాదులు..

సదరు భూమిని కొందరు కబ్జా చేస్తున్నారనే ఫిర్యాదులు అందడంతో అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ప్రభుత్వ వసతి గృహం ఎదుట ఉన్నది ప్రభుత్వ భూమి అని, రెవెన్యూ అధికారులు అంటున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టగా 104 సర్వేనంబర్‌కు పక్కనే ఉన్న 107 సర్వేనంబరుతో అనుమతులు తీసుకుని భవన నిర్మాణం చేపట్టినట్లు తాము గుర్తించినట్లు వివరించారు.

కోర్టుకెళ్లిన నిర్మాణదారులు..

నిర్మాణం చేపట్టిన భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని సదరు వ్యక్తులు కోర్టుకు వెళ్లినట్లు తెలుస్తోంది. కానీ అది 104 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలోనే భవన నిర్మాణం చేపట్టినట్లు కోర్టులో కౌంటర్ దాఖలు చేశామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. కోర్టు తీర్పు మేరకే తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేస్తున్నారు.

> **మా వద్ద రికార్డులు ఉన్నాయి..**
>
> 
>
> వంపుగూడ సమీపంలోని 104 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని కొందరు పక్కనే ఉన్న 107 సర్వే నంబర్‌తో నిర్మాణ అనుమతులు తీసుకుని 104 సర్వే నంబర్‌లో నిర్మాణం చేపట్టారు. మా వద్ద పక్కగా రికార్డులు ఉన్నాయి. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు.
>
> – సుచరిత, తహసీల్దార్

అనుమతులు ఎలా ఇచ్చారు.. ?

భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే ముందు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుంది. రెవెన్యూ విభాగం ఇచ్చిన యాక్సెస్ ఆధారంగా స్థలం ఎక్కడుందో ఆన్‌లైన్‌లో కూడా చూడాల్సి ఉంటుంది. ఈ విషయంలో కొందరు నాయకులు, అధికారుల అండదండలు ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర పోరాటం



కాప్రా: సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉంటూ ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం తాము నిరంతరం పోరాటం చేస్తామని, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య అన్నారు. గురువారం ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఉప్పల్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. పద్మారెడ్డి, హరిప్రసాద్, పటేల్ నర్సింహా, రవి, అశోక్, రామచంద్రమూర్తి, కిరణ్, నరేష్, శ్రీనివాస్‌రావు, రోజారాణి, వాణి, గాయత్రి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న పావనీజంగయ్య

ఘట్‌కేసర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటుపోతుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావనీజంగయ్య అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా, గృహజ్యోతి పథకాలను అర్హులకు అందజేస్తున్నామన్నారు. పెన్షన్లు పెంచే యోచనలో ప్రభుత్వముందని, ప్రతి వార్డులో ఇంధిరమ్మ కమిటీల ద్వారా పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఇచ్చిన ఆరు హామీల్లో 4 పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నాగరాజ్ ముదిరాజ్ డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, యూత్ కాంగ్రెస్, మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, అంజిరెడ్డి, జంగయ్య యాదవ్, మల్లేశ్, రవీందర్, నర్సింగ్‌రావు, శివ ప్రదీప్‌రెడ్డి, నరేశ్‌గౌడ్, ఖయూమ్, రహీం, మల్లేశ్‌యాదవ్, సాయిచరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

శిలాఫలకాలపై మహిళా కౌన్సిలర్ల భర్తల పేర్లు

పోచారం: మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలపై మహిళా కౌన్సిలర్ల భర్తల పేర్లను లిఖించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు నర్సింహారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం జోడిమెట్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోచారం పురపాలక సంఘ పాలకవర్గం ప్రొటోకాల్ నిబంధనలను పాటించకుండా శిలాఫలకాలను ఏర్పాటు చేసిందని ఆరోపించారు. అంతేగాక స్థానిక కౌన్సిలర్ పేరును చాలా పెద్ద అక్షరాలతో రాయించారని చెప్పారు. నూతన పాలకవర్గం ఏర్పడే వరకు తమ పెత్తనమే చెల్లు బాటవుతుందని తాజాగా మాజీలైన కౌన్సిలర్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఇకపై మున్సిపాలిటీతో పని కావాలంటే ప్రజలు నేరుగా అధికారులనే సంప్రదించాలని సూచించారు.

హుండీ లెక్కింపు

అల్వాల్: టెంపుల్ అల్వాల్‌లోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీని గురువారం లెక్కించారు. స్వామివారి హుండీని లెక్కించగా రూ.7,78,338 ఆదాయం వచ్చింది. ఆలయ వంశపారపర్య చైర్మన్ రాజా సంజయ్‌గోపాల్ సైన్సర్, కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, సంఘ సేవకులు వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, సురేందర్‌రెడ్డి, రాము, రామారావు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో జాప్యం చేయడాన్ని నిరసిస్తూ బోడుప్పల్ బీఆర్ఎస్ నేతలు గురువారం మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, నేతలు మీసాల కృష్ణ, కొత్త రవిగౌడ్, చక్రపాణిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి తదితరులున్నారు.

పెళ్లి కుమారుడి ఇంటిపై దాడి..

పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

ఉప్పల్: ఉప్పల్ భగాయత్‌లో పెళ్లి కుమారుడి ఇంటిపై స్నేహితులతో కలిసి దాడికి పాల్పడిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. హస్తినాపురంలో నివాసం ఉండే పెళ్లి కుమార్తెకు వరసకు మేనబావకు పదేళ్ల క్రితమే వివాహమైంది. కాగా అతడు చందానగర్‌లో నివాసం ఉంటున్నాడు. తన కుటుంబాన్ని చులకనగా చూస్తున్నారన్న భావనతో మేనమామ కుటుంబంపై సదరు వ్యక్తి కక్ష పెంచుకున్నాడు. అదును కోసం ఎదురు చూస్తున్న సందర్భంలో పెళ్లి గురించి తెలిసింది. దీంతో పెళ్లి కుమారుడి ఇంటికెళ్లి దాడికి పాల్పడ్డాడు. బాధితుడు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేటర్ల అరెస్ట్ అప్రజాస్వామికం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా: బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్టును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. జీహెచ్ఎంసీ పాలకమండలి సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు తమ కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. నగరాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వనగరంగా తీర్చిదిద్దిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నగర అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. మహానగరానికి నిధులు ఇవ్వలేదని నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే సమావేశం నుంచి బహిష్కరిస్తారా.. అని ప్రశ్నించారు. పాలకమండలి సమావేశంలో బడ్జెట్‌పై ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించడం సరికాదని, బడ్జెట్ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు లేకుండానే ఆమోదించడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ప్రజాస్వామ్యయుతంగా ప్రజాక్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



రవీందర్‌సాగర్‌ను అభినందిస్తున్న ప్రభాకర్

మల్లాపూర్: కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బీజేపీ నేతలకు సూచించారు. గురువారం మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ పార్టీ కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీందర్‌సాగర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ బీజేపీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రసుత్త పాలనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిచేయలేదని ఆరోపించారు. మల్లాపూర్ బీజేపీ నేతలు ఆంజనేయులు, ముత్యంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దొడ్డి యాదగిరి, రవిచందర్, రవి గంగాధర్, నిర్మల, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల కూల్చివేత

సాక్షి ఎఫెక్ట్..



ఇందిరగృహకల్ప కాలనీలో నిర్మాణాలను కూల్చివేయిస్తున్న తహసీల్దార్

కుషాయిగూడ: ఇందిర గృహకల్ప కాలనీలో నిరుపయోగంగా ఉన్న సెప్టిక్‌ట్యాంకుల స్థలం ఆక్రమణపై ఈనెల 29న 'ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు' అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కాప్రా తహసీల్దార్ సుచరిత గురువారం రెవెన్యూ సిబ్బందితో కలిసి సెప్టిక్ ట్యాంకులను పరిశీలించి అక్రమనిర్మాణాలని తెలియడంతో కూల్చివేయించారు. వారం రోజుల్లో కబ్జా నుంచి వెళ్లకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా చూస్తానన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేసే కుట్ర !



మాట్లాడుతున్న వీఎస్ బోస్

కాప్రా: 70వ దశకంలో పెట్టుబడిదారి వర్గం బలపడటంతో క్రమక్రమంగా ప్రభుత్వరంగ సంస్థలను మూసివేసే కుట్రలు చేశారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్ అన్నారు. సీపీఐ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా గురువారం ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని పార్టీ కార్యాలయం నీలం రాజశేఖర్‌రెడ్డిభవన్‌లో 'ప్రభుత్వరంగ సంస్థలు–సీపీఐ పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమ, ఉత్పత్తి విలువను సరుకుగా మారుస్తున్నారే తప్పా.. సామాజిక కోణంలో అభివృద్ధికి నోచుకోవడంలేదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ భవిష్యత్ పోరాటాలకు పిలుపునివ్వాలని సూచించారు. సీపీఐ నేతలు చంద్రశేఖర్, దామోదర్‌రెడ్డి, నర్సింగరావు, నాగభూషణం, మల్లయ్య, శంకర్‌రావు, ధర్మేంద్ర, సత్యప్రసాద్, లక్ష్మీనారాయణ, నర్సింహ, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌టీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్



ఉప్పల్: ఆటో కార్మికుల పక్షాన పోరాటాలు చేసిన చిలుకల శ్రీనివాస్‌యాదవ్‌ను బీఆర్‌టీయూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిలుకల శ్రీనివాస్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నియామకపత్రాన్ని అందజేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు శ్రీనివాస్ తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

మందకృష్ణను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

మల్లాపూర్: పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను నాచారం ఎమ్మార్పీఎస్ నేతలు కలిశారు. ఎస్సీ వర్గీకరణకు 30 ఏళ్ల నుంచి మడమ తిప్పకుండా పోరాడినందుకు పద్మశ్రీ అవార్డు దక్కడం సంతోషకరమన్నారు. ఏర్పుల లక్ష్మీనారాయణ, చిన్న, రెబల్ రాజు, అశోక్‌కుమార్, రవి తదితరులున్నారు.



మందకృష్ణ మాదిగతో నాచారం వాసులు

ఆలిండియా ఆంగ్లం పోటీల్లో ఆరిష్ ప్రతిభ

కీసర: రాంపల్లి జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి సిద్దార్థ్‌అద్వాయ్ ఆరిష్ వెంగలపూడి ఆలిండియా ఇంగ్లిష్ చాలెంజ్ పరీక్షలో జాతీయ స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, జూబ్లీహిల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ ఎ. దినకర్‌బాబు చేతులమీదుగా ల్యాప్‌టాప్, మెరిట్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఆరిష్ చిన్నతనం నుంచే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆంగ్లంపై దృష్టిసారించి ఒలింపియాడ్స్‌లో పాల్గొని ఈ ఘనత సాధించాడని కొనియాడారు.

బీఆర్ఎస్ వినూత్న నిరసన

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి



గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్లు



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్లు

మల్లాపూర్: గాంధీజీ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు ఓల్డ్‌మల్లాపూర్‌లోని గాంధీజీ విగ్రహానికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాపూజీ ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదంటూ వినూత్నంగా వినతిపత్రం అందజేశారు. మీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, వాసుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణయాదవ్, ప్రకాష్, శ్రీను తదితరులున్నారు.

మేడిపల్లి: ఓ మహాత్మ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించాలని ఫీర్జాదీగూడ మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మనోరంజన్‌రెడ్డి, జావీద్‌ఖాన్, నిర్మల, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, శ్రీనివాస్, కర్రె కుమార్, వెంకన్న, శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి వివిధ ప్రాంతాల్లో పలువురు నివాళులర్పించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంటీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు సునీతాయాదవ్, ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

అల్వాల్: ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి గురువారం మచ్చబొల్లారం డివిజన్ ఎంజీనగర్‌లో మహాత్మగాంధీ విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేశారు. మాజీ ఎంటీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాఅనిల్‌కిషోర్, నాయకులు రమేష్, అనిల్‌కిషోర్‌గౌడ్, శరణగిరి, పవన్, ఢిల్లీ పరమేష్, శోభన్‌బాబు, లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మహాత్ముడికి ఘన నివాళి

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధి మల్లాపూర్, కాప్రా, రామంతాపూర్, మౌలాలి, గౌతంనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం, విగ్రహాలకు వివిధ పార్టీల నేతలు నివాళులర్పించారు.



రామంతాపూర్‌లో..



కాప్రా సర్కిల్ కార్యాలయంలో..



ఉప్పల్ గాంధీ చౌరస్తాలో..



ఈస్ట్ ఇందిరానెహ్రునగర్‌లో కార్పొరేటర్ సునీత



మహిళా నాయకురాలు దుర్గారెడ్డి